జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం - ప్రజాల కోసం

నిజామాబాద్

ఆదివారం 15 డిసెంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :04

# బాలసదన్ లో దుప్పట్ల పంపిణీ

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** లయన్స్ క్లబ్ ఆఫ్ విజేత (320డి)ఆధ్వర్యంలో నగరంలోని బాలసదన్ లోని విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ విజేత 320డి అధ్యక్షులు, టీజీవో అధ్యక్షులు అలుక కిషన్ విద్యార్థులకు దుప్పట్లు అందించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ విజేత సేవా కార్యక్రమంలో భాగంగా చలికాలంలో విద్యార్థులు చలి నుంచి రక్షణ పొందేందుకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం చైర్మన్ గా చిట్టి నారాయణ రెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి టీజీవో ప్రధాన కార్యదర్శి అమృత్ కుమార్, లయన్స్ క్లబ్ ఆఫ్ విజేత సభ్యులు ఉమాకిరణ్, సంజీవ్, సతీష్, జహనాబ్, కపిల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ హాస్టళ్లలో అట్టహాసంగా

# కామన్ డైట్ ప్లాన్ ప్రారంభం



### - కోటయ్యక్యాంప్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో లాంఛనంగా ప్రారంభించిన కలెక్టర్

### - కోటగల్లీ బీసీ, ఎస్సీ బాలికల వసతి గృహాలు తనిఖీ

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**

**నిజామాబాద్, డిసెంబర్ 14 :** రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఒకే విధమైన డైట్ ప్లాన్ ను ప్రవేశపెట్టగా జిల్లాల్లోని వివిధ వసతి గృహాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు శనివారం ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో భాగంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వర్ని మండలం కోటయ్య క్యాంప్ లోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో కామన్ డైట్ ప్లాన్ ను లాంఛనంగా ప్రారంభించారు. పాఠశాలలోని స్టోర్ రూం ను సందర్శించి, కూరగాయలు, సరుకులు, ఆహార పదార్థాలను పరిశీలించారు. సన్నబియ్యం, విజయ డెయిరీ పాల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వపరంగా ఉచితంగా అందిస్తున్న యూనిఫామ్ లు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు పరిశీలించారు. లైబ్రరీలో అందుబాటులో ఉంచిన పుస్తకాలను, హెల్త్ కేర్ రూమ్ లో సదుపాయాలు, ఔషధాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పాఠశాలలో అదనపు సదుపాయాలు అవసరం ఉన్నాయని గుర్తించిన కలెక్టర్, మౌలిక వసతులను మెరుగుపర్చేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, చక్కగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఉద్బోధించారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, ఉన్నత లక్ష్యాల దిశగా ముందుకు సాగాలన్నారు. అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు వీలుగా ప్రభుత్వం కామన్ డైట్ ప్లాన్ ను ప్రారంభించిందని తెలిపారు. వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలను, 200 శాతం కాస్మొటిక్ చార్జీలను పెంచడం జరిగిందన్నారు. తద్వారా పిల్లలకు పోషకాలతో కూడిన బలవర్ధక ఆహారం అందాలని, వారు మరింత మెరుగైన విద్యను అభ్యసించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. గణితం, ఆంగ్లం సబ్జెక్టులు అంటే భయాన్ని విడనాడాలని, పాఠాలు అర్థం కాకపోతే సంకోచించకుండా ఉపాధ్యాయులను అడిగి సందేహాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటున్నామనే భావనను దరి చేరనివ్వకుండా ఏకాగ్రతతో చదువుకుని జీవితంలో స్థిరపడడం ద్వారా కన్నవారి కలలు నిజం చేయాలని, గురువులకు మంచి పేరు తేవాలని హితవు పలికారు. భవిష్యత్తులో ఎంత ఎత్తుకు ఎదిగినా, తల్లిదండ్రులను మర్చిపోకుండా వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు. కాగా, జిల్లా వ్యాప్తంగా గల అన్ని సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలను ఇకనుండి అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేస్తారని కలెక్టర్ తెలిపారు. కొత్త డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా? పరిశుభ్రతను పాటిస్తూ నాణ్యమైన ఆహార పదార్థాలు వినియోగిస్తున్నారా లేదా అన్నది పరిశీలిస్తారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపజేశాయి.

అంతకుముందు కలెక్టర్ జిల్లా కేంద్రంలోని కోటగల్లీలో గల బీసీ, ఎస్సీ బాలికల వసతి గృహాలను తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా బీసీ సంక్షేమ సహాయ అధికారి నర్సయ్య, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి భూమయ్య, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఏ.ఓ బి.సహదేవ్, సంక్షేమ వసతి గృహాల నిర్వాహకులు రాధారాణి, కల్పన తదితరులు పాల్గొన్నారు

## బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి

### సిటియు జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ప్రభుత్వం నూతన పిఆర్సీ ని వెంటనే అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని బిసి ఉద్యోగుల కు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని బిసిటియు జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిజామాబాద్ కేర్ డిగ్రీ



## గ్రూప్-2 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**

నిజామాబాద్, డిసెంబర్ 14 : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఈ నెల 15, 16వ తేదీలలో జరుగనున్న గ్రూప్-2 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. 15న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాన్నం 12.30 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండ్ సెషన్ పరీక్షలు జరుగుతాయని, ఆ మరుసటి రోజైన 16వ తేదీన కూడా



# పెన్షనర్స్ డే ను విజయవంతం చేయండి

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో ఈనెల 17న జాతీయ పెన్షనర్స్ డేను నిర్వహించనున్నట్లు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కే రామ్మోహన్ రావు తెలిపారు. అసోసియేషన్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పెన్షన్ అనేది ప్రాథమిక హక్కుగా గుర్తించిన డిసెంబర్ 17ను దేశవ్యాప్తంగా పండుగలా జరుపుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అయితే ప్రస్తుతం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల కారణంగా పెన్షన్ అనేది ప్రమాదంలో పడిందని, దానిని కాపాడుకునేందుకు కృషి చేస్తామన్నారు. పెన్షనర్స్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు,అడిషనల్ కలెక్టర్ ఎస్ కిరణ్ కుమార్,ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జాతీయ పెన్షనర్స్ యూనియన్ నాయకురాలు సంయుక్త,గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, హాజరవుతారని తెలిపారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మదన్ మోహన్, నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి ప్రసాద్ రావు,జిల్లా నాయకులు హమీదుద్దీన్,రాధా




కిషన్,ప్రసాద్,సిర్ప లింగయ్య,డి లక్ష్మీనారాయణ,మధు మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి



## - సిటియు జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ప్రభుత్వం నూతన పిఆర్సీ ని వెంటనే అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని బిసి ఉద్యోగుల కు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని బిసిటియు జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిజామాబాద్ కేర్ డిగ్రీ కళాశాలలో శనివారం జరిగిన బిసిటియు సమావేశం లో వివిధ మండలాల బిసిటియు కార్యవర్గాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిసి టియు ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ సభ్యత్వ నమోదును ప్రారంభించారు .ఈ సందర్భంగా మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, జనాభా దామాషా ప్రకారం బిసి లకు రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. 4 పెండింగ్ డిఏ లను కూడా అమలు చేయాలని,గురుకుల ఆదర్శ పాఠశాల,కెజిబివి ల సమస్యలను పరిష్కరించాలని,బిసి లకు క్రిమిలేయర్ విధానాన్ని తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ గోపాలకృష్ణ,వర్కింగ్ ప్రెసిడెంట్ లు కంచరి రవికుమార్,కొట్టాల రామకృష్ణ,గౌరవ అధ్యక్షులు కైరంకొండ బాబు,గౌరవ సలహాదారులు రమణ స్వామి,కొట్టూరు రమేష్,కార్యదర్శులు సతీష్ కుమార్,నామాల శంకర్,మోపాల్ మండల బిసిటియు అధ్యక్షులు గంగయ్య,మాక్లూర్ మండల బిసిటియు అధ్యక్షులు గంగోనె సంజీవ్,ఇందల్వాయి మండల బిసిటియు ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-2 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

## - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, డిసెంబర్ 14 :** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఈ నెల 15, 16వ తేదీలలో జరుగనున్న గ్రూప్-2 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. 15న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాన్నం 12.30 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండ్ సెషన్ పరీక్షలు జరుగుతాయని, ఆ మరుసటి రోజైన 16వ తేదీన కూడా అవే సమయాలలో రెండు సెషన్ లలో పరీక్షలు జరుగుతాయని వివరించారు. జిల్లాలో మొత్తం 19854 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా మొత్తం 63 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించామని, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు అనుక్షణం నిశిత పర్యవేక్షణ జరుపుతామని, సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరుగుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు.



బయో మెట్రిక్ విధానం ద్వారా వేలిముద్రల సేకరణ ప్రక్రియ చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఉదయం పరీక్షకు సంబంధించి 9.30 గంటల వరకే పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతించడం జరుగుతుందని, అనంతరం గేట్లు మూసివేస్తారని, మధ్యాహ్నం పరీక్షకు సంబంధించి 2.30 తరువాత ఎవరినీ లోనికి అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రం లోనికి మొబైల్ ఫోన్, పుస్తకాలు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు వంటివి తీసుకువెళ్లేందుకు అనుమతి లేదని, ఈ మేరకు ప్రతి కేంద్రం వద్ద క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని ఆదేశించామన్నారు. పరీక్షా సమయం ప్రారంభం నుండి ముగిసేంత వరకు పరీక్ష కేంద్రం నుండి అభ్యర్థులతో పాటు ఇన్విజిలేటర్లు కూడా బయటకు వెళ్లకూడదని తెలిపారు. అభ్యర్థులు తమ వెంట పరీక్ష హాల్ టికెట్, బ్లాక్/ బ్లూ బాల్ పాయింట్ పెన్ తెచ్చుకోవాలని. ఏదేని ఒరిజినల్ గుర్తింపు కార్డు (ఆధార్/ డ్రైవింగ్ లైసెన్స్/ఓటర్ కార్డు/ పాన్ కార్డ్/పాస్ పోర్ట్ వంటివి) తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలని, హాల్ టికెట్ పై కలర్ ఫోటో అతికించుకోవాలని తెలిపారు. అభ్యర్థులు చెప్పులు వేసుకొని రావాలన్నారు. అభ్యర్థి వివరాలు ముద్రించబడిన ఓ.ఎం.ఆర్ షీట్ పై నలుపు/ నీలం బాల్ పాయింట్ పెన్నుతో బబ్లింగ్ చేయాలని కలెక్టర్ జాగ్రత్తలు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలను ప్రశాంత వాతావరణంలో సాఫీగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు.

# న్యూసెన్స్ కేసులో ఒకరికి 14 రోజుల రిమాండ్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్ :** నిజామాబాద్ నగరంలో పోలీస్ స్టేషన్లో న్యూసెన్స్ చేసిన నిందితుడు దిలీప్ కు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించినట్లు టూ టౌన్ ఎహెచ్వ తెలిపారు. నగరంలోని బురుడుగల్లికి చెందిన దిలీప్ జులాయిగా తిరుగుతూ డబ్బుల కోసం వేధించడంతో తల్లి పోలీస్టేషన్లో ఫిర్యాదు చేసింది. నిందితుడిని స్టేషన్ కు తరలించగా కత్తితో మెడ, ఛాతిపై గాయాలు చేసుకుని న్యూసెన్స్ చేశాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. కాగా.. న్యాయస్థానం నిందితుడికి రిమాండ్ విధించింది. దిలీప్పై ఇదివరకే పలు కేసులు నమోదై ఉన్నట్లు ఎస్ హెచ్ ఓ తెలిపారు.

# ధనుర్మాసంలో శివ వ్రతం

## 16 నుంచి ధనుర్మాసం



ధనుర్మాసంలో ‘తిరుప్పావై’ పాశురాలకు ఉన్న ప్రాధాన్యత సర్వవిదితం. ఆండాళ్ పాడిన ఆ పాశురాలను వైష్ణవ సంప్రదాయానికి పట్టుకొమ్మలుగా భావిస్తారు. కాగా అదే కోవలోకి వచ్చే శైవ పాశురాలు కూడా ఉన్నాయి. అవే మాణిక్య వాచకర్ రచించిన ‘తిరువెంబావై’ పాశురాలు. మాణిక్య వాచకర్ శివుడికి మహా భక్తుడు. దివ్య భక్తిపూరితమైన ‘తిరువాసగం’ను ఆయన చెబుతూ ఉంటే... సాక్షాత్తూ శివుడే వాటిని రాశాడని ప్రతీతి. తిరుప్పావై – మార్గళి (శ్రీ) వ్రతం గురించి వివరిస్తే, తిరువెంబావై ‘శివవ్రతా’న్ని ప్రబోధిస్తుంది. ధనుర్మాస ఉషోదయ కాలంలో... శివవ్రతంలో భాగంగా చల్లని నీటిలో స్నానం చేయడానికి కొందరు యువతులు ఇంటింటికీ వెళ్ళి, తోటి చెలులను మేలుకొలుపడానికి పాడిన పాశురాలు దీనిలో చోటు చేసుకున్నాయి. ఈ కావ్యం సారాంశం వైష్ణవులు ఆచరించే మార్గళి వ్రతాన్ని పోలి ఉంటుంది. ఇందులోని పాశురాలు కూడా... ఆండాళ్ తన చెలికత్తెలను మేలుకొలపడానికి వెళ్ళినప్పుడు పాడిన రీతిలోనే ఉంటాయి. తిరుప్పావై... వైష్ణవ గ్రంథరాజమైన నాలాయిర ప్రబంధంలో చోటు చేసుకోగా, తిరువెంబవై... మాణిక్యవాచకార్ ‘తిరువాసగం’లో చోటు దక్కించుకుంది. తిరుప్పావైలో ముప్ఫై పాశురాలు ఉండగా, తిరువెంబావైలో ఇరవై పాశురాలు, వాటికి అనుబంధంగా మరో పది గీతాలు ఉంటాయి. అయితే తిరుప్పావై అంతటి ప్రాచుర్యం తిరువెంబావై పొందలేదు.

**పోలికలు, తేడాలు...**

తిరుప్పావై, తిరువెంబావై పాశురాల్లో చాలా పోలికలు కనిపిస్తాయి. రెండిటిలోనూ ప్రకృతి వర్ణన, భక్తి, జ్ఞాన మార్గాలను సూచించడం, ఉపనిషత్తుల సారాన్ని పొందుపరచడం జరిగింది. శ్రీరంగనాథుణ్ణి ఉద్దేశించి ఆండాళ్ పాడిన పాశురాలు... తిరుప్పావై కాగా, చిదంబరేశ్వరుణ్ణి కీర్తిస్తూ మాణిక్య వాచకర్ ఆలపించిన పాశురాలు... తిరువెంబావై. వీటిలో ఇరవై పాశురాలను తిరువణ్ణామలైలో కొలువుతీరి ఉన్న అరుణాచలేశ్వరుని సన్నిధిలో, మరో పది గీతాలను మదురైకి సమీపంలోని తిరుప్పరుందరైలో ఆయన గానం చేశారని చెబుతారు. తిరుప్పావైలో ఆండాళ్ తన స్నేహితురాళ్ళతో మార్గళి వ్రతం ఆచరించడం కోసం ఉషఃకాలంలో ఇంటింటికీ వెళ్ళి వారిని మేలుకొలుపుతుంది. తిరువెంబావైలో కూడా కొందరు యువతులు తమతోటి వారిని ఇదే విధంగా మేలుకొలపడం కనిపిస్తుంది. అయితే ఈ రెంటికీ తేడా ఉంది. తిరుప్పావైలో యువతులు శ్రీరంగనాథుణ్ణి కీర్తించినట్టు... తిరువెంబైవైలో యువతులు శివుణ్ణి ప్రార్థిస్తారు. అక్కడ వారు శ్రీరంగనాథుణ్ణి భౌతికమైన కోరికలు కోరుకుంటే... ఇక్కడ వీరు శివుడి అనుగ్రహాన్ని ఆకాంక్షిస్తారు. తిరుప్పావైలో శ్రీరంగనాథుణ్ణి చేరుకోవడానికి నీలాదేవి అనుగ్రహం కోసం ఆమెను స్తుతించినట్టే... తిరువెంబావైలో యువతులు పరాశక్తి అయిన ఉమాదేవి అనుగ్రహం కోరుతారు, తమకు శివ సాన్నిధ్యాన్ని అందించాలని ప్రార్థిస్తారు. జీవులను ‘మనోన్మని, సర్వభూతదమని, బలప్రమధని, బలవికరణి, కలవికరణి, కాళీ, రౌద్రి, జ్యేష్ట, వామ’ అనే తొమ్మిది రకాల తామస శక్తులు ఆవహించి ఉంటాయి. వాటిని పారద్రోలి, అజ్ఞానం నుంచి మానవులను మేలుకొలిపి, మాలిన్యం నుంచి బయటపడడానికి ‘జ్ఞానం’ అనే చన్నీటి స్నానం